అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 231 | 30-09-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## 'మేము ఎంతో మాకు అంతా వాటా'

దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ

ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

వార్త 2లో

## స్థానిక సంస్థలకు ఎన్నికల

# షెడ్యూల్ విడుదల




- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
- మొత్తం ఐదు దశల్లో పోలింగ్ నిర్వహణ
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ..
- తర్వాత మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు





రాష్ట్రంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి తెరలేచింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యా ప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయ నున్నట్లు తెలిపారు. విడుదలైన షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.

వార్త 2లో

## ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వార్త 2లో

2 లో..



## రంగారెడ్డి.. పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

## గత పదేళ్లలో ఆర్థిక

# వ్యవస్థ విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు.

వార్త 2లో

2 లో..



## తన స్టాప్ వచ్చిసింది.. ప్రయాణం కొనసాగుతుంది

## విజయ్ పార్టీ నాయకులపై కేసు నమోదు

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి. ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. సోమవారం క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా నిన్న (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కు మార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

- బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు
- ఈ పండుగ వెనుక సైన్స్
- రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

వివరాలు 2 లో..

ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు.





## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు

రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి

బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు

వార్త 2లో

# స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

## అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## మొత్తం ఐదు దశల్లో పోలింగ్ నిర్వహణ

## మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ.. తర్వాత మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగను న్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం.తెలంగాణలో గ్రామీణ జిల్లాలు - 31, మండలాలు - 565, జడ్పీటీసీ స్థానాలు - 565, ఎంపీటీసీ స్థానాలు - 5749, ఎంపీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు - 31,300, జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు - 15,302, మొత్తం గ్రామపంచాయతీలు - 12,733, మొత్తం వార్డుల సంఖ్య - 1,12,288, మొత్తం పోలింగ్ స్టేషన్ల సంఖ్య - 1,12,474, గ్రామపంచాయతీల కోసం పోలింగ్ స్టేషన్ల సంఖ్య - 15,522, తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య - ఒక కోటి 67 లక్షల 3168, పురుష ఓటర్లు - 81, 65,894, మహిళా ఓటర్లు - 85,36,770, మూడు విడతల్లో మపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామ పంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

### రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# 'మేము ఎంతో మాకు అంతా వాటా'

## దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ

## ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

## మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రజలందరికీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందన్నారు. మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరమని.. అలాగే 42 శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు. 'మేము ఎంతో మాకు అంతా వాటా' అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని.. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42 శాతం రావాలి అని అడుగుతున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ మెప్పు కోసం, నాయకుల మెప్పు కోసం ఎవరూ మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దని అన్ని పార్టీల బీసీ నాయకులకు తాము కోరుతున్నామన్నారు. ఇది న్యాయపరమైన కోరికగా వెల్లడించారు.రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారన్నారు. జయలలిత బీసీ రిజర్వేషన్లు పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదని తెలిపారు. రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలని అన్నారు. 'అంతేకాని మీరే హామీ ఇచ్చారు.... మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?' అని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశామని....ఇప్పుడు కేంద్రం చేయాలన్నారు. అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారని... అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పామన్నారు. అవేమీ చేయకుండా బీజేపీ నాయకులు కాళ్లలో కట్టే పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి కోరారు.

# రంగారెడ్డి..పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

## కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

## ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్

## కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు

## ఏ ఎన్నికులు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

# ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

## బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు

## ఈ పండుగ వెనుక సైన్స్

## రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు.. ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

## కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు

## రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి

## బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు

హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# తన స్టాప్ వచ్చిసింది..ప్రయాణం కొనసాగుతుంది

## చివరి రోజు బస్‌లో ప్రయాణం...

## సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్,

తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ - టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

## సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు

## మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

## చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు

## మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం

**అమరావతి,**

ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

**హైదరాబాద్,**

సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా



బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

**తిరుమల,**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల









నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,



## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

**విజయవాడ**

ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

## రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్

## తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# చరిత్ర పుటల్లోకి వామపక్షం!

2026 చివరి నాటికి భారత రాజకీయ యవనికపై నుంచి వామపక్షం కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే, ఆ పార్టీ చివరి కంచుకోట అయిన కేరళలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. కేరళలోని అధికార సీపీఎం కేంద్రంలోని బీజేపీకి దగ్గరవుతున్న సూచనలు కనిపిస్తున్న దరిమిలా.. మైనారిటీలు దూరమయ్యే ప్రమాదాన్ని వామపక్ష పార్టీ ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో కేరళలో ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు లేకపోలేదు. గతంలో తమ కంచుకోటలైన పశ్చిమ బెంగాల్‌ను తృణమూల్ కాంగ్రెస్‌కు, త్రిపురను బీజేపీకి వామపక్ష పార్టీలు కోల్పోయిన విషయం విదితమే. ఈ తరుణంలో 2026లో జరగనున్న ఎన్నికల్లో కేరళను కూడా కోల్పోతే ఇక వామపక్ష పార్టీలు కాలగర్భంలో కలిసిపోయినట్టే!వామపక్షం తన క్యాడర్‌ను, ఓటుబ్యాంకును క్రమంగా కోల్పోతున్న నేపథ్యంలో బీజేపీ వైపు కేరళ సీపీఎం మొగ్గుచూపుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో కేరళలో వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ద్వారా.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌బీ సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ మధ్య ప్రతీ ఐదేండ్లకొకసారి అధికార మార్పిడి జరిగే దశాబ్దాల ట్రెండ్‌ను వామపక్ష పార్టీ తిప్పికొట్టింది. వామపక్షం ఎదుట హిందూ ఏకీకరణ దిగదుడుపేనని గత ఎన్నికల్లో తేటతెల్లమైంది. కేరళలో రికార్డు స్థాయిలో వరుసగా రెండోసారి లెఫ్ట్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇది ఎంతగానో దోహదపడింది.సాధారణంగా లెఫ్ట్, రైట్ వింగ్ పార్టీలను రాజకీయ వైరి పక్షాలుగా అందరూ భావిస్తారు. కానీ, అవి సమన్వయంతో ఎలా పని చేయవచ్చో సీపీఎం చేసి చూపించింది. సోషలిస్టు అగ్రనేతలు రామ్‌మనోహర్ లోహియా, ఆచార్య నరేంద్ర దేవ్‌ల పంథాలోనే 1964లో ఆవిర్భవించినప్పటి నుంచి సీపీఎం నడుస్తున్నది. సీపీఎం ఎంతటి కాంగ్రెస్ వ్యతిరేకి అంటే.. ఒకానొక సందర్భంలో ఆ పార్టీకి వ్యతిరేకంగా సంఘ్‌తో సామరస్యంగా ఉంటూ, ఉమ్మడి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలనీ చూసింది. కాగా, 1962లో చైనా దురాక్రమణ సమయంలో ఉమ్మడి సీపీఐలో అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి. నాడు నెహ్రూ ప్రభుత్వానికి సీపీఐ మద్దతివ్వగా, ఆ పార్టీలోని చైనా అనుకూల వర్గం డ్రాగన్‌ను దురాక్రమణదారుగా పేర్కొనేందుకు నిరాకరించింది.ఈ నేపథ్యంలో రష్యా అనుకూల సీపీఐ నుంచి చైనా అనుకూల వర్గం సీపీఎం పేరిట 1964లో వేరు కుంపటి పెట్టుకున్నది. 1964 నుంచి 2004 వరకు సీపీఎం పార్టీ సంఘ్ పరివార్‌తో చెట్టాపట్టాలేసుకొని తిరిగింది. 1992లో బాబ్రీ కూల్చివేతతోపాటు, 2002లో గుజరాత్ మారణకాండలోనూ ఈ సఖ్యత వ్యక్తమైంది. 2004లో వామపక్ష ఫ్రంట్ తొలిసారి యూపీఏ కూటమికి బయటి నుం చి మద్దతివ్వగా, నాటి బీజేపీ అధ్యక్షుడు ఎం.వెంకయ్య నాయుడు సీపీ ఎం చర్యను ఖండించారు. సంఘ్, సీపీఎంల మధ్య ఉన్న అవగాహన భావోద్వేగంతోపాటు సైద్ధాంతికపరమైనదని గద్గద స్వరంతో ఉద్ఘాటించారు. నెహ్రూ 'సామ్రాజ్యవాదులు చెప్పినట్టు ఆడే తోలుబొమ్మ' అని గ తంలో సీపీఎం విమర్శించిందని గుర్తుచేశారు. నెహ్రూను వ్యతిరేకించడం సంఘ్, సీపీఎంల మధ్య ఉన్న సారూప్యత అని ఆయన పేర్కొన్నారు.కూటమి రాజకీయాల్లో భాగంగా ఆరెస్సెస్ చేసిన ప్రయోగం సంయుక్త విధాయక్ దళ్ (ఎస్వీడీ)తో 1967లో సీపీఎం కలిసి ఉన్నది. ఆ తర్వాత



జాతీయ స్థాయిలో 1971లో గ్రాండ్ అలయన్స్‌లో భాగమైంది. 1977లో విజయతీరాలకు చేరినప్పుడూ సీపీఎం జతకట్టింది. మళ్లీ 1989లో బీజేపీతో జట్టుకట్టింది.1989లో వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తాను కీలకపాత్ర పోషించినట్టు సీపీఎం నాయకుడు హరికిషన్‌సింగ్ సుర్జీత్ చెప్పారు. తాను బీజేపీని వ్యక్తిగతంగా సంప్రదించలేనని, ఆ పార్టీని నేరుగా సంప్రదించాలని వీపీ సింగ్‌కు ఆయనే సలహా ఇచ్చారు. బీజేపీతో పాటు సీపీఎం, సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్పీలతో కూడిన వామపక్ష ఫ్రంట్ మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. 1993లో చండీగఢ్‌లో జరిగిన సమావేశంలో సుర్జీత్ పార్టీ లైన్ దాటారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సమదూరం పాటించడం తమ పార్టీ విధానమని చెప్తూనే, బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత బీజేపీని అతిపెద్ద శత్రువుగా భావిస్తున్నట్టు ప్రకటించడం పార్టీలో కలకలం రేపింది. సీపీఎంలో గందరగోళం నెలకొనడంతో వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ, కాంగ్రెస్‌లకు సమదూరం పాటిస్తామని స్పష్టం చేశారు. 2004–2008 మధ్యకాలంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ నుంచి విడిపోవాలని ప్రకాశ్ కారత్ భావించారు. కానీ, ప్రత్యేక పరిస్థితుల్లో ఆ కూటమిని దివంగత సీతారామ్ ఏచూరి సమర్థించారు. ఈ నేపథ్యంలో వారిమధ్య ప్రచన్న యుద్ధమే నడిచింది. యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని పార్టీపై ఒత్తిడి చేసేందుకు భారత్–అమెరికాల మధ్య జరిగిన అణు సహకార ఒప్పందం ప్రకాశ్ కారత్‌కు సరైన సందర్భాన్ని అందించింది. ఆ తర్వాత ప్రకాశ్ కారత్ కాంగ్రెస్‌ను వ్యతిరేకించే విధానాన్ని అవలంబించారు (బీజేపీ నేత ఎల్‌కే అద్వానీని సమర్థించడమైనా సరే). కాంగ్రెస్‌ను వ్యతిరేకించే ముసుగులో సీపీఎం ఎప్పటినుంచో సంఘ్‌ను సమర్థిస్తున్నదనే వాదనను ఈ విధానం బలపరిచింది.కేరళలో ప్రకాశ్ కారత్ హవా నడుస్తున్నది. బీజేపీ–సీపీఎం మధ్య వారధి ఏర్పాటు చేసుకునేందుకు లెక్కలేసుకొని మరీ వామపక్షం హిందూ కార్డును ప్రయోగిస్తుండటం ఇదే సూచిస్తున్నది. ఇటీవల సీపీఎం గ్లోబల్ అయ్యప్ప సదస్సు నిర్వహించింది. శబరిమల అభివృద్ధి కోసం విస్తృత ప్రణాళికలను కేరళ సర్కారు రూపొందించింది. 2020లో ప్రతిపాదించిన శబరిమల నీలక్కల్ బేస్ క్యాంప్ లేఅవుట్ ప్లాన్‌కు ఆమోదముద్ర వేయడం ఇందులో ఒకటి. సన్నిధానం, పంబా వద్ద ట్రెక్ రూట్ల కోసం లేఅవుట్ ప్లాన్లను 2025 జనవరిలో పినరాయి విజయన్ ప్రభుత్వం ఆమోదించింది. కరోనా మహమ్మారి సమయంలో రోజువారీ కార్యకలాపాల నిర్వహణకు దేవస్థానం బోర్డు ఇబ్బందులు పడుతున్నప్పుడు పినరాయి విజయన్ ప్రభుత్వం రూ.140 కోట్లు ఆర్థిక సాయం చేసింది. అంతేకాదు, పలు పునరుద్ధరణ పనుల కోసం రూ.123 కోట్లను కూడా అందించింది.సీపీఎం మొదటినుంచీ ఒకే విధానాన్ని అనుసరిస్తుండగా, సీపీఐ మాత్రం సందర్భాన్ని బట్టి సొంత మార్గాన్ని ఎంచుకున్నది. 1969లో కాంగ్రెస్ విభజన తర్వాత డీఎంకేతో కలిసి ఇందిరాగాంధీ ప్రభుత్వానికి సీపీఐ మద్దతిచ్చింది. 1971 ఆగస్టు 9న భారత్–సోవియట్ యూనియన్ మధ్య 'శాంతి, స్నేహం, సహకార ఒప్పందం' జరిగాక శ్రీపాద్ అమృత్ డాంగే నేతృత్వంలో సీపీఐ ఎమర్జెన్సీ సమయంలోనూ ఇందిర సర్కారుకు మద్దతు కొనసాగించింది. అయితే, కాంగ్రెస్‌ను గుడ్డిగా వ్యతిరేకించే క్రమంలో సీపీఎం తన లౌకికవాదాన్ని కోల్పోయింది.

## ఎపి శాసనమండలి నిరవధిక వాయిదా

**అమరావతి,**

: ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు బిల్లు–2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు- చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు- వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకర) చట్టం–2025, ఏపీ వర్సిటీ- ల సవరణ బిల్లు–2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు–2025, –టె–న్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ- కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు–2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

## శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్

**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**

**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**

**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**

**విజయవాడ,**

బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారా రన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కర ణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తు న్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు–ందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ- కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ –టె–క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటు–ందన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశిరచే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు.స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

## కాఫీ గొడవతో చర్చలకు రాని సమస్యలు

**వైకాపా సభ్యుల తీరుపై**

**మండిపడ్డ మంత్రి సంధ్యారాణి**

**అమరావతి**

ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ– కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లు–గా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా,శనివారం కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు– చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.

## అసెంబ్లీకి రాకుండా జీతాలెలా తీసుకుంటారు

**అమరావతి**

వైసీపీ ఎమ్మెల్యేలపై (ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలోని సమస్యలపై చర్చించేందుకు సభకు రాని వైసీపీ సభ్యుల... జీతాల కోసం మాత్రం దొంగచాటుగా వస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల వైసీపీ ఎమ్మెల్యేలకు చిత్తశు ద్ధి లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభకు రాని.. ఆ పార్టీ సభ్యులు జీతాలు తీసుకోడానికి మాత్రం దొంగచాటుగా వస్తారా అంటూ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యేలకు దొంగచాటు– సంతకాలపైనే శ్రద్ధ ఉందంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సభకు రావాలనే చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా సంతకాలు పెట్టిపోతున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ ఎమ్యెల్యేలు సభలో ఇక దొంగచాటు–గా సంతకాలు పెట్టి తప్పించుకోలేరన్నారన్నారు. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ఎంతసేపు సభలో ఉన్నారో తెలిసిపోతుందని చెప్పారు. సభకు రాకుండా దొంగ సంతకాలు చేసినవారి జాబితా తమ వద్ద ఉందని ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి పేర్కొన్నారు.

## 16న ప్రధాని మోడీ రాక

**అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## హైదరాబాద్ వరద బాధితులకు అండ

**హైదరాబాద్,**

హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు– పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

## కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు

**కర్నూలు**

కర్నూలు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు మండలాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఆత్మకూరు మండలంలో సిద్ధాపురం అలుగు పొంగడంతో కర్నూలు- గుంటూరు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు గూడూరు తహసీల్దార్ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరింది. ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీనగర్ లోతట్టు- ప్రాంతం జలమయం అయింది. ఆదోని పట్టణంలోని రామజల చెరువు పొంగిపొర్లుతోంది. దీంతో సమీపంలోని పంట పొలాలు నీటమునిగాయి. ఎగువన కరుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరిగింది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పెరుగుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పది గేట్లను 12 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 4,04,658 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 3,81,392 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 5,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ–ఎంసీలు కాగా.. ప్రస్తుతం 204.35 టీఎంసీలుగా కొనసాగుతోంది.

## రాజకీయ హత్యలో బాధిత కటుంబాలకు అండ

**అమరావతి**

రాజకీయ ప్రేరేపిత గొడవల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉద్యోగంపై శాసన మండలిలో చర్చ జరిగింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు చట్టసవరణ చేసే బిల్లుపై సభ్యులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పల్నాడులో తోట చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనను వైకాపా తిరస్కరించింది. ఫ్యాక్షన్ నిర్మూలనలో భాగంగానే చట్ట సవరణ చేస్తున్నట్లు- మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాధిత కుటు–ంబాలకు భరోసా కోసమే ఉద్యోగం ఇస్తున్నట్లు- పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈక్రమంలో చట్టసవరణ బిల్లుపై డివిజన్ కోరుతున్నట్లు- బొత్స సత్యనారాయణ ప్రకటించారు. బిల్లును సమావేశం చివరలో తీసుకుంటామని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తెలిపారు.

## ఎవరి కోసం పార్టీ తలవంచదు : అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి

**చెన్నై,**

అన్నాడీఎంకే ఎవరికీ తలవంచదని, మిత్రపక్షాలను బానిసలుగా చూడటం డీఎంకే నైజమని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) వ్యాఖ్యానించారు. 'మక్కలై కాప్పోం–తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో నియోజకవర్గాల వారీగా ఈపీఎస్ చేస్తున్న ప్రచారయాత్ర బుధవారం నీలగిరి జిల్లాలోని గూడలూరు నియోజకవర్గానికి చేరుకుంది. దేశంలోనే ఉన్నత విద్యలో తమిళనాడును అగ్రస్థానంలో నిలిపిన ఘనత అన్నాడీఎంకే ప్రభుత్వానిదేనని, అందుకే ఆ రంగానికి అధిక నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగి రాష్ట్రానికి రావాల్సిన నిధులను, పథకాలను ఏ మాత్రం జాప్యం లేకుండా పొందడంతో పాటు కేంద్రాన్ని మెప్పించి ప్రభుత్వ వైద్యకళాశాలలను కూడా తీసుకొచ్చింది అన్నాడీఎంకే ప్రభుత్వమేనని, అయితే ఈ డీఎంకే హయాంలో ఇలాంటి ఏ పథకాన్నికూడా తీసుకురాలేపోయారని విమర్శించారు. దేశంలో అధికంగా అప్పులు చేయడంలో తమిళనాడు అదర్శవంతంగా ఉం దని, అవినీతి, కమీషన్, కరప్షన్‌లో కూడా డీఎంకేకు సాటి ఎవరూలేరని ఈపీఎస్ ధ్వజమెత్తారు. 1999లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ కూటమిలో డీఎంకే చేరిందని, ఆ ఎన్నికల్లో గెలవడం ద్వారా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో డీఎంకే తరుపున మురసొలిమారన్ కేంద్రమంత్రిగా పనిచేశారని, అప్పుడు బీజేపీని మంచిపార్టీగా డీఎంకే అభివర్ణించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీని మతవాద పార్టీగా డీఎంకే విమర్శించడం సరికాదన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎమర్జెన్సీ చట్టం అమలుకు వచ్చిందని, అప్పుడు డీఎంకే నేతలతో పాటు స్టాలిన్‌ను కూడా జైలుకెళ్లారని, అయితే తమను జైలుపాలు చేసిన కాంగ్రెస్ తో ఎందుకు పొత్తు కుదుర్చుకున్నారో ఆ భగవంతునికే ఎరుకన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకునేందుకే కార్డన్‌సెర్చ్

ఆదిలాబాద్,

గ్రామాల్లో శాంతి భద్రతలను పెంచడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అడ్డువేసేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరికొండ మండలం లోనికేశవ పట్నం లో గురువారం ఉట్నూర్ అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో 160 మంది పోలీసు సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కోసం తనిఖీ చేశామని వివరించారు. తల్లి,దండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించాలని, చదువు వలన భవిష్యత్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## అభిషేక్?, హార్దిక్‌కు గాయాలు!

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌తో ఆదివారం తలపడనున్న నేపథ్యంలో టీమ్‌ఇండియాకు గాయాల రూపంలో ఊహించని షాక్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. భారత్‌కు కీలకమైన ఇద్దరు ఆటగాళ్లు ఓపెనర్ అభిషేక్ శర్మ, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. అయితే వీరిద్దరూ ఫైనల్‌కు అందుబాటులో ఉంటారని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపారు. శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్‌లో భారత్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఆ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాకపోవడం, హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేసి అటుపై బౌలింగ్‌కు రాకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తించింది. దీనిపై స్పష్టతనిచ్చిన మోర్కెల్, చిన్నపాటి క్రాంప్స్ వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. 'హార్దిక్‌కు దుబాయ్ వాతావరణం ఇబ్బందిగా




మారింది. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్ చేయలేదు. కానీ అది పెద్ద గాయం కాదు. అభిషేక్ కూడా క్రాంప్స్ కారణంగానే ఫీల్డింగ్‌కు రాలేకపోయాడు. వీరిద్దరూ త్వరగానే కోలుకుని ఫైనల్ కోసం సిద్ధంగా ఉంటారు' అని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌కు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో ప్రత్యేకమైన ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేయడం లేదని, ఆటగాళ్లకు మసాజ్, రిలాక్సేషన్ సెషన్లు మాత్రమే ఉంటాయని మోర్కెల్ చెప్పారు. పాకిస్థాన్‌కు భారత్ కంటే అదనంగా ఒక రోజు విశ్రాంతి దక్కిన నేపథ్యంలో, టీమ్?ఇండియా ఆటగాళ్లు ఎక్కువగా శ్రమపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




ఇదే పరిస్థితి కొనసాగితే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తిస్థాయిలో బరిలో దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిమానులు మాత్రం అభిషేక్, హార్దిక్‌లు ఫిట్‌గా ఉండాలని ఆశిస్తున్నారు. క్రికెట్?లో భారత్? పాక్? మ్యాచ్?కు ఉన్న క్రేజే వేరు. అదే మల్టీనేషనల్? టోర్నమెంట్?లో ఈ దాయాదులు ఫైనల్?లో తలపడితే అంతే సగతులు ఇక. ఆసియా కప్?లో భాగంగా సెప్టెంబర్? 28న ఆదివారం భారత్?- పాక్? టైటిల్? ఫైట్?లో తలపడనున్నాయి. అయితే ఆసియా కప్?నకు చాలా పెద్ద చరిత్రే ఉంది. 1984లో ఈ టోర్నమెంట్?ను తొలిసారి నిర్వహించగా, అప్పటినుంచి దాదాపు 16 ఎడిషన్?లు పూర్తి చేసుకుంది. ప్రతీ ఎడిషన్?లో భారత్?- పాక్?





గ్రూప్? స్టేజ్, సూపర్? 4 దశలో తలపడ్డాయి. ఇందులో భారత్? అత్యధిక సార్లు ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, ఏ ఎడిషన్?లో కూడా భారత్?- పాక్? ఫైనల్?లో తలపడలేదు. గడిచిన 41 ఏళ్లలో ఆసియా కప్? ఫైనల్?లో ఇరుదేశాలు తలపడడం ఇదే తొలిసారి. దీంతో ఈ మ్యాచ్? పట్ల క్రికెట్? అభిమానుల్లో ఆసక్తి రేకెత్తింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఇలాంటి టోర్నమెంట్?లో పాక్?ను తుదిపోరులో ఓడించి టైటిల్ నెగ్గడం టీమ్‌ఇండియాకు ఫుల్ కిక్ ఇస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీలంకతో మ్యాచ్?ను ఫైనల్‌గానే భావించా

### టీమ్?ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. అయితే అంతకుముందు జరిగిన సూపర్-4 చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరు సూపర్ ఓవర్‌కు చేరగా భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్‌కు సన్నాహకంగా భావించిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక నుంచి టీమ్‌ఇండియాకు గట్టి పోటీ ఎదురైంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో పెద్దగా పోటీ లేకపోవడంతో శ్రీలంక దాదాపు గెలిచేలా కనిపించింది. అయితే చివర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన సూపర్ ఓవర్ మ్యాజిక్‌తో భారత్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన సహచరులపై ప్రశంసలు కురిపించడమే కాకుండా, ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ను తాను ఫైనల్‌గానే భావించానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. "రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మా ఆటగాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. దీన్ని సెమీఫైనల్‌గా ఆడాలని వారికి చెప్పా. అదే జోష్‌తో మ్యాచ్‌ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించాక మిడిల్ ఓవర్లలో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు" అని






సూర్య ప్రశంసించాడు. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్‌పై ప్రత్యేకంగా మాట్లాడాడు. "అర్ష్‌దీప్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను ఇంత అద్భుతంగా వేయగలరు?" అని ప్రశంసల వర్షం కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా కొందరు ఆటగాళ్లు కండరాలు పట్టేయడంతో ఇబ్బందిపడినట్లు సూర్య వెల్లడించాడు. "వారు తప్పకుండా ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. శ్రీలంకతో ఎంత దూకుడుగా ఆడామో ఫైనల్‌లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి నేను కోరుకొనేది ఒక్కటే! వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేయండి. స్పష్టతతో ఉండండి, నిర్భయంగా ఆడేయండి. ఫైనల్‌లో ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది" అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు. శ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం కలిగింది. ఆసియా కప్‌లో ఆడుతున్నప్పుడే అతడి తండ్రి గుండెపోటుతో కన్నుమూశారు. అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన దునిత్ వెంటనే జట్టుతో చేరాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగే వద్దకు వెళ్లి మాట్లాడి ఓదార్చాడు. సూర్య ఆడిన ఈ మాటలు, ఓదార్చే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దిలా ఉండగా ఆసియా కప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 202/5 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం మ్యాచ్ సూపర్ ఓవర్?కు వెళ్లడంతో ఫలితం తేలింది. సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులే చేసి 2 వికెట్లు తీశాడు. ఆ తర్వాత భారత్ తరఫున బ్యాటింగ్? వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్? తొలి బంతికే 3 పరుగులు చేయడంతో భారత్? విజయం సాధించింది.

## కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో అజేయంగా దూసుకుపోతోంది. ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంలో కుల్దీప్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన అద్భుతమైన ఫామ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని




టీమిండియా ఈ టోర్నమెంట్‌లో ఏ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా దూసుకుపోతోంది. ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో టైటిల్ కోసం తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బ్లూ టీమ్ ఒక సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది, అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది. శ్రీలంకపై భారత్ సాధించిన ఈ విజయంలో ప్రధాన హైలైట్‌లలో ఒకటి స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుత ప్రదర్శన. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్, 31 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో 30 ఏళ్ల కుల్దీప్, ప్రస్తుత ఆసియా కప్ 2025లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు ముందు కుల్దీప్, అమ్జద్ జావేద్ చెరో 12 వికెట్లతో టోర్నమెంట్‌లో సంయుక్తంగా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌లుగా ఉన్నారు. అయితే, శ్రీలంక మ్యాచ్‌లో కుల్దీప్ తీసిన ఒక వికెట్‌తో అతని మొత్తం వికెట్ల సంఖ్య 13కి చేరుకుంది, దీంతో అతను ఇప్పుడు ఒంటరిగా టాప్ స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో కూడా కుల్దీప్ మాయాజాలం కొనసాగితే, భారత్‌కు తిరుగుండదు. 2025 ఆసియా కప్ చివరి గేమ్ అయిన శ్రీలంకపై సూపర్-ఓవర్ విజయం సాధించిన తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన జట్టు ప్రదర్శనపై మాట్లాడారు. ఇరు జట్లు చెరో 202 పరుగులు చేసిన తర్వాత, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం




సాధించింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ వేడుకలో సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "ఇది ఫైనల్ మ్యాచ్ లా అనిపించింది. రెండవ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ హాఫ్ తర్వాత మా అబ్బాయిలు చాలా అద్భుతమైన నైపుణ్యాన్ని చూపించారు. దీన్ని సెమీ-ఫైనల్ లాగా ఆడమని వారికి చెప్పాను. అందరినీ దగ్గరగా ఉంచండి, మంచి ఎనర్జీతో ఆడండి, ఆపై ఏం జరుగుతుందో చూద్దాం అన్నాను. విజయం సాధించినందుకు సంతోషంగా ఉంది" అని అన్నారు. సూర్యకుమార్ మాటలు జట్టులో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని, చివరి వరకు పోరాడే స్ఫూర్తిని స్పష్టం చేస్తున్నాయి.



# పనుల పురోగతిపై విస్తృతంగా సమీక్ష

## మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..



**అక్షర కలం/ ప్రతినిధి :**

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. 1062 ప్రాంతాల్లో రోడ్లకు నష్టం జరిగినా తాత్కాలిక పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.? శాశ్వత మరమ్మతుల కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.? ములుగు, వరంగల్, కరీంనగర్ కలెక్టరేట్లు తుది దశకు చేరుకున్నాయి వీటిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. నారాయణపేట, ఆదిలాబాద్ కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, టిమ్స్ హాస్పిటల్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాను.నేషనల్ హైవేలు, ఫ్లైఓవర్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.ప్రజల సౌకర్యం, భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాజెక్ట్ ను నిర్ణీత గడువులో పూర్తి చేస్తాం.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకొంటాం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 29 అక్షర కలం :**



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎంపిటిసి,జెడ్పిటిసి,సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ... జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ,సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటి విడతన 11 మండలాల్లో 112 ఎం పి టి సి లకు,రెండవ విడత 12 మండలాల్లో 123 ఎంపిటి స్థానాలకు ఎన్నికలు ఉంటాయని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన సూర్యాపేట డివిసిఒన్ లోని 249 గ్రామ పంచాయతీలు,కోదాడ,హుజూర్ నగర్ డివిజన్లకు సంబంధించి 239 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా పాటించేలా గ్రామ పంచాయతీ వరకు ఆదేశాలు పంపడం జరిగిందని,ఎన్నికలకు నియమించబడిన ఆర్ ఓ,ఏ ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించామని,ఎన్నికల విధులు నిర్వహించేందుకు తగినంత సిబ్బంది ఉన్నారని,అలాగే తగినన్ని బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని,ఆర్ ఓ,ఏ ఆర్ ఓ,స్టేజీ 1,2 అధికారులకు ఎన్నికల శిక్షణ పూర్తి చేశామని,ఎన్నికల సామగ్రి పంపిణీకేంద్రం,రెసిప్షన్ కేంద్రాలు గుర్తించామని తెలిపారు.సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించామని,ఎన్నికల నిర్వహణకు తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని ,జిల్లాలో ఉన్న 2 బార్డర్ చెక్ పోస్టులు పటిష్టపరుస్తామన్నారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి బృందాలు,వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎన్నికల పై ఈ నెల 30 న రాజకేయ పార్టీ ప్రతినిధుల తో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు.

# పోలీస్ ప్రజావాణి కార్యక్రమం



**సూర్యాపేట సెప్టెంబర్ 29 అక్షర కలం :**

పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
- జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున బతుకమ్మ ,దసరా శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్







**నల్లగొండ సెప్టెంబర్ 29 అక్షర కలం :**

సంస్కృతి సంప్రదాయాలకు పత్రిక బతుకమ్మ పండుగని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పీ గారి సూచనల మేరకు ఏఎస్పి మౌనిక ఐపీఎస్ గారు ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇస్తుందన్నారు. మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకోవడం వారిలో చైతన్యాన్ని పెంపొందిచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, సిఐలు రాము,మహా లక్ష్మయ్య,రఘువీర్ రెడ్డి, ఆర్.ఐలు సంతోష్, శ్రీను,సూరపు నాయుడు,హరిబాబు, మహిళా యస్.ఐలు శ్రావణి,మౌనిక, విజయ బాయి,డీపీఓ మహిళా సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దసరా పండుగ వేళ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ప్రభుత్వం

హైదరాబాద్,

దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్

**మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ**

**తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు**

**తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక**

**వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని**

హైదరాబాద్,

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ



దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.



# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు

కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.




# తుదిదశకు ది రాజాసాబ్ మూవీ చిత్రీకరణ

## 1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు-బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# ట్రిపుల్ ఎక్స్..సీక్వెల్‌లో దీపికా పడుకొణె

తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.



# శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది.



# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ సెప్టెంబర్ 29 అక్షర కలం:**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# రక్త పరీక్ష చేయించుకున్న కలెక్టర్....





**నారాయణపేట ప్రతినిధి సెప్టెంబర్,29: (అక్షర కలం)**

ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల అర్బన్ హెల్త్ సెంటర్ ( పట్టణ ఆరోగ్య కేంద్రం) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించారు. అవసరమైన మందులు అందుబాటు లో ఉన్నాయా ? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెంటర్ కు వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను చూసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఆస్పత్రి లోని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హెల్త్ సెంటర్ లో రక్త పరీక్ష చేయించుకున్నారు. డాక్టర్ జయ చంద్రమోహన్, డాక్టర్ నరసింహారావు సగరీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ

**భాగ్యనగర్ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు: పాదూరి గోవర్ధన**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 29 అక్షర కలం**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ అని పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను తెలంగాణలో అంగరంగ వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకుంటారని మాజీ ఎంపీపీ పాదూరి గోధవర్ధన అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని 13వ వార్డు భాగ్యనగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలను కాలనీ వాసులతో కలిసి సోమవారం ఘనంగా జరుపుకోన్నారు. ఈ సందర్భంగా ఐద్వా. జిల్లా సహాయ కార్యదర్శి సాదూరు గోవర్ధన మాట్లాడుతూ పల్లెకు కొత్త అందాన్ని తీసుకువచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఒకే చోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ అని వారు అన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం తెలంగాణ లో మహిళలందరూ రంగురంగులతో బతకమ్మను పేర్చి ఆడుకునే పెద్ద పండగ బతుకమ్మ పండగ అని పువ్వులనే దేవుని గా భావించి బతకమ్మ పండగ మహిళలంతా కలిసి ఆడుతారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తిరుమలగిరి స్వర్ణలత వజ్రం మహిళలు ఇందిర శైలజ హేమలత వనజాత సూర్య మ్మ నాయకులు సువర్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి విధులు నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 29 అక్షర కలం:**

సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం ,తదితర అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని విజ్ఞప్తి చేశారు. పీ డీ హౌసింగ్ సిదార్ధ ,సిపిఓ కిషన్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొల్చారం మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు....

**కొల్చారం, సెప్టెంబర్ 29 (అక్షర కలం):-**

తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ , వరిగుంతం , కోనాపూర్, మాదాపూర్, దుంపలకుంట, ఏనుగండ్ల వివిధ గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఇంటింటి వద్ద సాంప్రదాయబద్ధంగా సిద్ధం చేసి, మైదానాలు, దేవాలయాల వద్ద సమిష్టిగా ఆరాధించి నిమజ్జనం చేశారు. బతుకమ్మ చుట్టూ వలయం కట్టుకుని మహిళలు సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ, తాళ్లకు తాళ్లు వేసి నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

**- సద్దుల బతుకమ్మ ప్రత్యేకత...**

సద్దుల బతుకమ్మలో అన్నం, ఆకుకూరలు, పప్పులు, పూలతో కూడిన నైవేద్యం ప్రత్యేకంగా సమర్పిస్తారు. ఇది భక్తిని మాత్రమే కాక, ప్రకృతిని స్మరించుకునే పండుగగా, కుటుంబాల ఐక్యతను ప్రతిబింబించే పండుగగా నిలుస్తుంది. మహిళలు పల్లె వంటకాలతో కూడిన నైవేద్యాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు.

**- గ్రామాల్లో పండుగ ఉత్సాహం...**





పల్లెల్లో ప్రతి ఇంటిలో మహిళలు తెల్లవారుజామునే లేచి పూలు ఏరుకుని, బతుకమ్మను సిద్ధం చేశారు. గ్రామంలోని చెరువులు, గంగమ్మ గుంటలు, దేవాలయాల వద్ద బతుకమ్మలతో కూడిన శోభ అలరించింది. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది.

**- మహిళల అభిప్రాయాలు...**

ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ – "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మ. సద్దుల బతుకమ్మలో అన్నం, ఆకుకూరలతో నైవేద్యం సమర్పించడం అంటే ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే సంప్రదాయం. ఇది భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీక" అని అన్నారు.

**- సాంప్రదాయం-సంస్కృతి కలయిక..**

సద్దుల బతుకమ్మ వేడుకలు పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు . పూల రంగులు, పాటల సవ్వడి, నృత్యాల సందడి, అమ్మవారి ఆరాధనతో తెలంగాణ సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది. ఈ బతుకమ్మ సంబరాలలో కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, చిన్న ఘనపూర్ మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్, యువ నాయకుడు బైకరి శ్రీకాంత్, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ సెప్టెంబర్ 29 అక్షర కలం :**

సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ఆదేశించిన ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి,





ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు , రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 996 బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉన్నాయని, ఎన్నికలపై ఆర్ఓ,ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించానున్నామని, ఎన్నికల సందర్భంగా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా , కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమే కాకుండా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని ,కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపి మౌనిక, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి,రమణారెడ్డి , శ్రీదేవి, డిఈఓ బిక్షపతి, ఆర్టీవో లావణ్య,ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .



# ఐదున సిపిఐ శత వసంత సభ సన్నాహక సమావేశం

## –హాజరుకానున్న రాజా, నారాయణ, పువ్వాడ

**అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభకు సంబంధించి ఆహ్వాన సంఘ –సన్నాహక సమావేశం అక్టోబర్ ఐదున ఎస్ఆర్ గార్డెన్స్లో జరుగుతుందని సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు ఎస్, సాబీర్ –పాషా, దండి సురేష్ లు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం ఐదున మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహిస్తారన్నారు. –ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, గౌరవ అతిథులుగా బినాయ్ విశ్వం, కె. నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి హాజరవుతారని పాషా, సురేష్ లు –తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండ్యన్, పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, కర్ణాటక రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి –సుందరేష్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పర్ష పద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, ఈటి నర్సింహా, బాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

CENTENARY OF STRUGGLES & SACRIFICES

# ఖమ్మం మోడల్ మార్కెట్ ను వెంటనే పూర్తి చేయాలి

## సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం లో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్ ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ కోరారు. ఈమేరకు సోమవారం కార్మిక, కర్షక,వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ , ఛైర్మన్ లకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చారని,18 నెలల్లో రెండు విడతలుగా ఆధునీకరణ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.కానీ ఇప్పటివరకు మార్కెట్లో ఒక్క షెడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో మార్కెట్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్ అతి దగ్గరలో ఉన్నందున పనులు పూర్తి కాకపోవటంతో రైతులు, వ్యాపారస్తులు ,కార్మికులు బాగా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీను ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను, నాయకులు పత్తిపాక నాగ సులోచన, ఎస్.కె ఇమామ్ , ఎస్ కే సైదులు, ఎర్ర రంజిత్ ,వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, రమణారెడ్డి ఎస్ సుధీర్,మేడ బోయిన లింగయ్య, పగడాల మోహన్ రావు ,రావుల శ్రీను ,బండి నవీన్ , మెటికల ఈశ్వర్ , సురేష్ , పోతురాజు జార్జి , బండ్లమూడి వెంకటేశ్వరరావు,కార్మిక సంఘ నాయకులు మద్దిసత్యం, హెచ్ పీరయ్య, యర్రా మల్లిఖార్జున్, రమేష్ , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు....- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....



**నర్సాపూర్, సెప్టెంబర్ 29 (అక్షర కలం):-**

మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక



సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అనుగ్రహంతో.. ప్రజలందరికీ మంచి జరగాలి





## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

## రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:**

కొత్తగూడెం/పాల్వంచ దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ పెద్దమ్మతల్లి, పాల్వంచ జగన్నాధపురం ఆలయాల్లో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు షురూ...

## అమల్లోకి ఎన్నికల కోడ్..

## మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..!




**అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ , జీఎస్టీ, అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### సరైన పత్రాలు ఉంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

### అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి... వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు. ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు.వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# గ్రామలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్....

## సమస్యలు పరిష్కరించుకుంటే ఆందోళన ఉదృతం చేస్తాం, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేందర్....

## సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హైదర్సాయిపేట గ్రామ సమస్యల పైన సర్వే....






**అక్షర కలం/పాలేరు:**

తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయి పేట గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు... స్థానికైదర్సాపేట గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ సమస్యల పైన సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ పాల్గొని సర్వే అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, సైడ్ కాలువ లేకపోవడంతో రోడ్లమీద మురుక్కుని రాగుతున్నాయని ఆయన అన్నారు. భగీరథ వాటర్ మినహా త్రాగునీటి సమస్య గ్రామ ప్రజలు ఇబ్బంది పెడుతుందని ఆయన అన్నారు. వీధిలైట్లు అన్ని బజార్లకు లేవని, లేని బజారులకు వెంటనే పెట్టించాలని అన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల రాలేదని, పెన్షన్స్, రేషన్ కార్డులు రావాల్సిన వాళ్ళు ఇంకా ఊర్లో ఉన్నారని, వారికి వెంటనే రేషన్ కార్డు పెన్షన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే చదువుకున్న యువకులకు ఉపాధి లేదని, ఉపాధి పెండింగ్ బిల్లు సమస్య తీవ్రంగా ఉందని, ఆ పెండింగ్ బిల్డింగ్ వెంటనే చెల్లించాలని సందర్భంగా డిమాండ్ చేశారు.పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు దాసరి మహేంద్ర మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి గతంలోనే కార్యదర్శి అనేకసార్లు వినతిపత్రం అందించమని ఆయన స్పందించండి. మళ్లీ ఇప్పుడు స్పందించకపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్, సిపిఎం మండల సోషల్ మీడియా బాధ్యులు నిరుసుల వెంకటేష్, సిపిఎం గ్రామ నాయకులు భూక్య వెంకన్న, వీరభద్రం, జావీద్, అల్లి శ్రీను, అనిత, శ్రీశైలం, విజయ్,నిఖిల్ పాల్గొన్నారు....

# సక్రమంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట సెప్టెంబర్ 29 అక్షర కలం : సోమవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలోని సమావేశ మందిరంలో త్వరలో నిర్వహించు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి ప్రీసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నందున సదరు ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు జరగకుండ జాగ్రత్త గా విధులు నిర్వహించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు పాటించాలని, ఎలాంటి తప్పు జరిగినా అవి ఎన్నికల మీద, శాంతి భద్రతల మీద తీవ్ర ప్రభావం చూపుతాయని, అధికారులు ఎన్నికల విధులు బాధ్యతతో నిర్వహించాలని చెప్పారు.ప్రీసైడింగ్ అధికారులు ప్రీసైడింగ్ అధికారుల కరదీపిక పుస్తకాన్ని క్షుణ్ణంగా చదువుకొవాలని,అర్థం కాని పక్షంలో మాస్టర్ ట్రైనర్స్ ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఎలక్షన్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. మండలాలలో పి ఓ, ఓ పి ఓలకు శిక్షణ ఇవ్వాలని , బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి .అప్పారావు, డిపిఓ యాదగిరి, డీఎఫ్ఓ సతీష్, మాస్టర్ ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయం లోకి పాము..



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 29,( అక్షర కలం)

ఊట్కూర్ : ప్రభుత్వ కార్యాలయంలోకి పాము వెళ్ళిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఉట్కూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పాము ప్రత్యక్షమవడంతో అధికారులు పరుగులు తీశారు. ఎంపీడీవో చాంబర్ నుండి స్టోర్ రూమ్ కు వెళ్తున్న పాము ను గమనించి.. అక్కడే ఉన్న కొందరు పామును కర్రతో కొట్టి చంపారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెత్త చెందారం ఉండటంతో చీకటి సమయంలో పాము కార్యాలయంలోకి వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# పోయిరా బతుకమ్మ పోయి రావమ్మా

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మంగపేట, సెప్టెంబర్ 29 ( అక్షర కలం )



: తెలంగాణ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మంగపేట మండల వ్యాప్తంగా వైభవంగా జరుపుకున్నారు. కమలాపురం నుండి జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లి మల్లారం గ్రామం వరకు ఆయా గ్రామాలలో మహిళలు ఉదయమే పవిత్ర స్నానాలు చేసి సహజంగా ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, గోరంట, గుమ్మడి, మందార, అల్లి, చామంతి, కలువ వివిధ రకాల పువ్వులతో యువతులు, మహిళలు తాంబూలాలలో బతుకమ్మను పేర్చి ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్ళ మధ్య బతుకమ్మను ఎత్తుకుని ఆయా గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రదేశంకు చేరుకుని అక్కడ



బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల సమీపంలోని వాగుల్లో, చెరువుల్లో, పవిత్ర గోదావరి నదిలో బతుకమ్మను నిమజ్జనం చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని మొ క్కజొన్న, నువ్వులు, పల్లి, బెల్లంతో చేసిన ప్రసాదాలను పంచుకున్నారు. బతుకమ్మ నిమజ్జనం సంధర్భంగా మండలంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి పర్యవేక్షణలో పోలీసులు తగిన బందోబస్త్ నిర్వహించారు.

# సరస్వతి దేవి రూపంలో అమ్మవారు

మంగపేట, సెప్టెంబర్ 29 ( అక్షర కలం )



: మండల కేంద్రమైన మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉమా దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా సోమవారం సరస్వతి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అమ్మవారిని సరస్వతి దేవి రూపంలో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# చిట్యాల లో నర్సింగ్ విద్యార్థి అదృశ్యం

చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాల మండలం, వేంబావి గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైంది. చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేంబావి గ్రామానికి చెందిన పంగారెక్క ఆదిత్య కుమారి (19) కనిపించకుండా పోయిందని, తెలియజేశారు ఆదిత్య కుమారి నల్గొండలో ని ఆల్ఫా కాలేజీలో నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతూ, హాస్టల్లో ఉంటుందని, దసరా సెలవుల కారణంగా సెప్టెంబర్ 26న స్వగ్రామానికి వచ్చిన ఆమె, సెప్టెంబర్ 28 ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో తండ్రి కృష్ణయ్య నల్గొండ జిల్లా లోని బోడంగి పర్తి, గ్రామం చెందిన అస్కా శంకరయ్య పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ రవికుమార్ తెలియజేశారు.



# స్వాతంత్రానికి ముందే లంబాడీలు గిరిజనులుగా గుర్తింపు

**లంబాడీల హక్కులకు వ్యతిరేకంగా పనిచేసిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి తీసుకోవడం ఏమిటి**

**బంజారా రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో**

**పేట జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ**

**లంబాడీల హక్కుల కోసం సమిష్టిగా కృషి చేద్దాం**





నారాయణపేట ప్రతినిధి సెప్టెంబర్ 29, (అక్షర కలం):

సింధు నాగరికతకు ముందే లంబాడీలు గిరిజనులుగా గుర్తింపబడ్డారని... లంబాడీల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దామని పలువురు నాయకులు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని బంజారా రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా సుభాష్ రోడ్ వారంబావి నుంచి సిటిజన్ క్లబ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారని తెలిపారు. 1931 – 1941 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారన్నారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంధ్రప్రాంతంలోని లంబాడిలు, సుగాలీలను భారత పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారనీ కానీ తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సంవత్సరాలుగా గిరిజన జాబితాలో చేర్చకుండా అప్పటి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పాడన్నారు. 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారని వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారని ఇది లంబాడీల ఆత్మగౌరవానికి పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఈ అంశంపై టిఆర్ఎస్ బిజెపి నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. నానావత్ రాజు నాయక్, వల్య నాయక్, ప్రో. సీతారాం నాయక్, క్రాంతి నాయక్, కిష్ట్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మండపంలో నోటు పుస్తకాల పంపిణీ



నకిరేకల్ నియోజకవర్గం: అక్షర కలం , ప్రతినిధి

కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో చౌడంపల్లి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ కోరారు. నార్కట్పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతీ దేవిగా అమ్మవారి దర్శనం ఇచ్చారు.. సోమవారం నాడు మేడి హరికృష్ణ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన శ్రీ కనకదుర్గమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో కొలవాలని, దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, రైతులు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు పాడిపంటలతో విలసిల్లాలని ఆయన వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెరుకుపల్లి వినయ్ కుమార్, గణేష్, విష్ణు, సురేష్,శివకుమార్, విశ్వతేజ, విగ్నేష్, రోహిత్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఎం,ఆధ్వర్యంలో చేస్తున్న పాదయాత్ర కు సంఘిభావం తెలిపిన బి అర్ యస్,పార్టీ నాయకులు

అక్షర కలం /భద్రాచలం

దుమ్ముగూడెం: సోమవారం: ఈరోజు దుమ్ముగూడెం మండల కేంద్రం నుండి భద్రాచలం వరకు సి పి ఎం,పార్టీ ఆధ్వర్యంలో ఇసుక లారీల వలన ధ్వంసమై ప్రమాదకరం గా మారి ప్రజారవాణాకు ఇబ్బందులు పడుతున్నారని ధ్వంసమైన రోడ్లకు తక్షణమే నిధులు కేటాయించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సి పి ఎం,పార్టీ అద్వర్యం లో జరిగే పాదయాత్ర కు బి ఆర్ యస్,పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మరియు దుమ్ముగూడెం మండల బి ఆర్ యస్,పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ కణితి రాముడు,యం డి. జానిపాషా, ల ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు రేగుబల్లి వద్ద సంగీభావం తెలిపారు.ఈ సందర్భముగా బి ఆర్ యస్,పార్టీ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ"గత సంవత్సరం కాలంగా ఇసుక లారీల అధిక లోడు ల వలన పూర్తిగా పాడైపోయిన రోడ్లను వెంటనే పోయాలని సి పి ఎం,పార్టీ చేస్తున్న ఈ పాదయాత్రకు మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపు తున్నామని చెపుతూ గత పది ఏండ్ల.బి అర్ యస్, ప్రభుత్వ పాలనలో ఇదే రహదారులను పాడవకుండా మా బి ఆర్ యస్,కె సి ఆర్. ప్రభుత్వం భద్రాచలం నుండి వాజేడ్ వరకు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేసారని ఈ ప్రభుత్వం వోచినక ఇప్పటివరకు రోడ్లకు ఎటువంటి నిధులు కేటాయించక పోవటం వలన లారీలు నిబంధనలకు విరుద్ధముగా అధిక లోడు తో వెలటం వలన రోడ్లు పెద్ద పెద్ద గోతులు పడి ప్రజారవానకు ఇబ్బందులు పడుతున్న ఈ పాలకులు పట్టించుకొవ్వటం లేదని అసలు ఈప్రాంతములో దొరికే ఇసుక పై వొచ్చే ఆదాయంలో కొంత భాగం ఈ ప్రాంత అభివృద్ధి కి ఖర్చు చేయవలసిన ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి అభివృద్ధి చేయక పొగ కనీసం ఆ ఇసుక లారీలు వెళ్ళటానికి కూడా రహదారి లేకుండ అవుతున్న గాని ఈ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల పై కనికరం రావడంలేదని రహదారులు బాగుచేయండి మహాప్రభు అని అనేకరకాలుగా ప్రజలు రాజకీయ పార్టీలు నిరసనలు తెలిపి ధర్నాలు చేసిన పట్టించుకోవటం లేదని సి పి ఎం,పార్టీ చేస్తున్న ఈ పాదయాత్రను చూసైనా ఈపాలకుల కు కనువిప్పు ఐ రోడ్ల నిర్మాణం కు నిధులు కేటాయించి ప్రజలరవాన కు ఆటంకాలు కలగ కుండ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాక్ పి ఎ సి ఎస్,డైరెక్టర్ లు బొల్లి వెంకట్రావు, కాలవ పూర్ణయ్య , పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు,రావూలపల్లి పృధ్వి,లంక శివ, జిలకర గంగరాజు, బుక్యా చందు, జక్క రాజు, జెట్టి నరసింహారావు, దామెర్ల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే తనిఖీ కేంద్రం






అక్షర కలం/ భద్రాచలం

వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం వద్ద తనిఖీలు ఉండవు పశువుల అక్రమ రవాణా జరుగుతున్న, పట్టించుకోని తనిఖీ కేంద్రంభద్రాచలం మీదుగా, ప్రతిరోజు అక్రమ పశు రవాణాతనిఖీ కేంద్రంలో పనిచేయాల్సిన వారు,హాయిగాఫ్యాన్లకిందకూర్చుంటున్న వైనంతనిఖీ కేంద్రంలో,పనిచేసే వారి సహాయంతోనే, చెక్పోస్ట్ దాటుతున్నాయని ఆరోపణలుసంబంధం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యంఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ పశు రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాచలంలో మారని అదనపు క్షయ నివారణ కేంద్రం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది పనితీరు...

అక్షర కలం/ భద్రాచలం

ఉదయం తొమ్మిది గంటల నుంచి, నాలుగు గంటల వరకు ఉండాల్సిన వైద్యులు మరియు సిబ్బంది, రెండు గంటలకే వెళ్ళిపోతున్న వైనం. సుదూర ప్రాంతాల నుంచి, పరీక్షలు చేపించుకోవడానికి వచ్చిన నిరుపేద రోగులు, వీళ్ళ పనితీరు వల్లఇబ్బంది పడుతున్న పరిస్థితి? పట్టించుకోని సంబంధిత అధికారులు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా, భద్రాచలం క్షయ నివారణ కేంద్రంలో, ల్యాబ్ మరియు, ఎక్రేస్ విభాగానికి అటెండర్లువీరికిస్థానచలనంఉండదు కూతవేటు దూరం ఐటీడీఏలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులుఉన్నకనీసం పట్టించుకోనివైనంతీవ్రమైనఇ బ్బందులకు గురవుతున్న క్షయ క్షయ వ్యాధి రోగులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలం అదనపు క్షయ నివారణ కేంద్రంలో ఉదయంతొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న, బాధిత పేషెంట్లు, ప్రజలు...



# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో గ్రీవెన్స్ అనంతరం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు.ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని, గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నిత్య స్మరణీయుడు జాషువా

### – ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు

### ఆచార్య బన్న ఐలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం ప్రదానం

**ఖమ్మం:**

తెలుగు సాహిత్యంలో నిత్య స్మరణీయుడు మహాకవి గుర్రం జాషువానిలుస్తాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు అన్నారు. ఆదివారం మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా జాషువా సాహిత్య వేదిక ఖమ్మం అధ్యక్షులు ప్రముఖ కవి విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి విమర్శకులు పరిశోధకులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య కు మన కాలపు జాషువా అవార్డు ను అందజేశారు. ఖమ్మంలోని జెడ్పీ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సభలో గిరిజా మనోహరరాజు మాట్లాడుతూ జాషువా జీవితానికి అయిలయ్య జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నలభై ఏళ్లుగా కవిగా పరిశోధకుడిగా, పరిశోధనా మార్గదర్శిగా అనేక లోతైన పరిశోధనలు చేయించారని తెలిపారు. అనంతరం అవార్డుని అందజేశారు ఈ సందర్భంగా అయిలయ్య ప్రతిస్పందన గా మాట్లాడుతూ ఖమ్మం లో జాషువా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సాహిత్యానికి నిత్య కేంద్రంగా ఉంటూ రెండు




రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు .కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లందు, తొర్రూరు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.వై.చిన అప్పయ్య, డా.బి.రాములు, గౌరవ అతిథులుగా కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల అయిలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, వురిమళ్ల సునంద డా.బాలు నిర్మల, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం కవులు కళాకారులు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి .. కలెక్టర్







**నల్లగొండ సెప్టెంబర్ 29 అక్షర కలం :**

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

# ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలకు 2 కోట్లు మంజూరు చేసిన ఈనాడు సంస్థకు ధన్యవాదాలు

### ఏదులాపురం మున్సిపాలిటీలో ఈనాడు ద్వారా నిర్మిస్తున్న జలగం నగర్ జెడ్పీహెచ్. ఎస్. పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**అక్షర కలం/ ఖమ్మం/ఏదులాపురం:**

ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మున్నేరు వరదలతో పాడైన పాఠశాల




భవనం స్థానంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయ నిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఈనాడు పత్రిక స్టేట్ బ్యూరో ఎం.ఎల్. నర్సింహారెడ్డి లతో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనీవినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ప్రాణాల కాపాడు కున్నామని అన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలో మునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు.జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు








సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారం కోసం తాపత్రయ పడకుండా విలువలతో ఈనాడు సంస్థ పని చేస్తున్నదని, విపత్తుల సమయంలో దేశ వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు. రామోజీరావు ఆలోచనల మేరకు ఈనాడు సంస్థను నడుపుతున్న సభ్యులకు మంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రజల హృదయాలలో ఈనాడు పేపర్ కు, రాత్రి 9.00 గంటల ఈటివి న్యూస్ చిరస్థాయిగా నిలిచిపోయిందని, నమ్మకానికి మారు పేరుగా ఈనాడు సంస్థ పని చేస్తున్నదని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో జర్నలిజానికి బెంచ్ మార్క్ గా ఈనాడు సంస్థ పేరు సాధించిందని అన్నారు. పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ వరదలతో దెబ్బతిన్న పాఠశాలను రెండు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ఈనాడు సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ తరపున ఈనాడు సంస్థకు సంపూర్ణ మద్దతు అందిస్తామని ఎంపీ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన అనూహ్యమైన వరదల కారణంగా పాఠశాల దెబ్బతిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఈనాడు యాజమాన్యం 2 కోట్ల రూపాయలతో పునః నిర్మించేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. మంత్రి సూచనల మేరకు ఈనాడు యాజమాన్యానికి స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించామని, జలగం నగర్, నాయుడుపేట, పెద్ద తండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఈ పాఠశాల చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈనాడు సంస్థ నిర్మించే పాఠశాలతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ కు సూచించారు. స్థానిక మున్సిపల్ కమీషనర్, హెడ్ మాస్టర్ పాఠశాల నిర్మాణం త్వరగా జరిగేలా ఈనాడు యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని అన్నారు.పాఠశాల నిర్మాణంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్, సానిటేషన్ పైప్ లైన్ మొదలగు సంపూర్ణ వసతుల సౌకర్యం కోసం కూడా ఈనాడు యాజమాన్యం సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, ఈనాడు ప్రతినిధులు, హెడ్ మాస్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం | APTELRNI No. 2009/27246

# మంగపేటలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్

**మంగపేట, సెప్టెంబర్ 29 ( అక్షర కలం ) :**

ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు సంబంధించి 25 సర్పంచ్ స్థానాలు, 230 వార్డు స్థానాలు, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి 14 ఎంపీటీసీ స్థానాలను మినహాయించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది . దీంతో మరో మారు మంగపేట మండలంలో స్థానిక సంస్థల. ఎన్నికలకు బ్రేక్ పడింది.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న పిఓపి కార్మికుల సమావేశం

**నల్లగొండ సెప్టెంబర్ 27 అక్షర కలం :**

సోమవారం సిఐటియు నల్గొండ పట్టణ కార్యాలయంలో. నల్లగొండ పట్టణంలో పనిచేస్తున్న పిఓపి వర్కర్స్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ఉండే పిఓపి వర్కర్స్ అందరూ యూనియన్ ఏర్పాటు చేసుకొని. ఐక్యంగా తమ సమస్యల మీద పనిచేయాలని. ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు. వలస కార్మికుల కూడా అమలు చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం అదేవిధంగా లేబర్ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నల్లగొండ పట్టణంలో పనిచేస్తున్న పిఓపి వర్కర్లందరికి కూడా వెల్ఫేర్ కార్డు తీసుకొని వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు పొందాలని కార్మికుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అక్టోబర్ ఒకటో తారీఖు నాడు సీఐటీయూ ఆఫీస్ లో జరిగే %జూశీజూ% వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో నల్గొండ పట్టణంలో పనిచేస్తున్న పిఓపి వర్కర్లందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని భవిష్యత్తులో నల్గొండ పట్టణంలో ఉండే పిఓపి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల మీద సిఐటియు అనునిత్యం పోరాటం చేస్తుందని ఏ సమస్య ఉన్న మీ వైపున మాట్లాడానికి సిఐటియు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లవేళలా మీ వెంట ఉంటారని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సలోజు సైదాచారి,అవుట రవీందర్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్.అధ్యక్షులు తవ్వోజు నాగాచారి. (రాజు). పిఓపి వర్కర్స్ ఎండి షకవత్. పాల్గొన్నారు.




# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి





**అక్షర కలం/ పాలేరు:**

కూసుమంచి: మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. “ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి” అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు” అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# ఇచ్చిన హామీలను అమలు చేశాం

## బీఆర్ఎస్ నేతలు దమ్ముంటే చర్చకు రావాలి

## మంత్రులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ చెంచాలకు లేదు

## అధికారం పోయి సోయి లేకుండా మాట్లాడుతున్నారు

## జగదీష్ రెడ్డిని గొల్లగూడ ఆస్పత్రిలో చేర్పించాలి

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

## బి ఆర్ ఎస్ అలియాస్ టి ఆర్ ఎస్ బాకీ,వడ్డీ కార్డు విడుదల.



**నల్లగొండ: సెప్టెంబర్ 29 అక్షర కలం :**

అధికారం కోల్పోయిన తర్వాత భీఆర్ఎస్ చెంచాలు సోయి లేకుండా మాట్లాడుతున్నారని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ బాకీ కార్డుల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రాజెక్టుల పేరుతో పేదల సొమ్మును దోచుకుతుందని విమర్శించారు. పేద ప్రజలకు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు.ఎస్సీలకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని చెప్పి బాకీ పడిందని ఎద్దేవ చేశారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ ఐదు సంవత్సరాల వడ్డీ బాకీ,నిరుద్యోగులకు నెలకు రూ.3000 బాకి పడిందన్నారు. ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాకీ పడిందన్నారు. వీటన్నింటినీ విస్తరించి ప్రజలను మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ హయంలో మంత్రిగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న జగదీష్ రెడ్డిని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే అడ్మిట్ చేయాలన్నారు.తిప్పర్తిలో ఆరు గ్యారెంటీలపై విడుదల చేసిన కార్డుపై నల్లగొండ సెంటర్లో చర్చకు రావాలని సవాల్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మీకు, మీ చెంచాలకు లేదని అన్నారు.నల్లగొండ అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని స్పష్టం చేశారు.అన్ని ప్రాజెక్టులను పెండింగ్ పెట్టిన ఘనత మీ కెసిఆర్ దని ఎద్దేవ చేశారు.ఏనాడు కేసీఆర్ అసెంబ్లీలో చర్చకు రాకుండా ఫామ్ హౌస్ లో నిద్రపోతున్నాడని తెలిపారు.కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది వాస్తవమ కాదా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని పేర్కొన్నారు.మీరు ధర్నా చౌకులు ఎత్తేస్తే తిరిగి ధర్నా చౌక్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి సూర్యాపేటలో గెలిచిన ఒక్క సీటు కూడా రాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ముందుకెళుతుందని చెప్పారు.కొన్ని గ్యారెంటీలు అమలు కాకపోవటం టిఆర్ఎస్ చేసిన అప్పులే ముఖ్య కారణమని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని పేర్కొన్నారు.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయం

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దక్కుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలుపొందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, నరేష్ పురం దేవాలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గా అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు నవీన్ గౌడ్, పిల్లి యాదగిరి యాదవ్, కిన్నెర అంజి, పెరికే చిట్టి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చూడ ముచ్చటగా బతుకమ్మ పేర్చిన “చిన్నారి అన్వి”





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరం 58వ డివిజన్ రాపర్తి నగర్ 2, వివేకానంద కాలనీ లో బతుకమ్మను చివరి రోజున ఘనంగా నిర్వహించి ప్రకృతి అందాలను పూల సౌందర్యాన్ని శ్రీ శక్తి స్ఫూర్తిని కలిపిన ఈ పండగలో చిన్నారి “అన్వి” మహిళలుతో సమిష్టంగా చేరి పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బుడిబుడి నడకలతో ఆడుతూ అందర్నీ ఆకట్టుకున్నది ఇది కేవలం పూల పండగ మాత్రమే కాకుండా సమాజంలోని ఐక్యత సౌభ్రాతృత్వం స్త్రీల గౌరవాన్ని ప్రతిబింబించే వేడుకగా ఈ బతుకమ్మ నిలుస్తుంది అయితే సద్దుల బతుకమ్మ పండుగ 9,రోజున తీరుక్క పూలతో బతుకమ్మను పేర్చి సద్దుల బతుకమ్మను ఆటలతో పాటలతో పూలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో నాంపల్లి పద్మ, నాంపల్లి నాగమణి, ఐతరాజు కృష్ణవేణి, సాయిష, సాయి రమ్య, నాంపల్లి ప్రత్యూష, మన్విత,అన్నుత,”అద్విత్ ఫైటర్” తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955